క్లుప్తంగా

విద్యార్థులకు అవగాహన

భువనగిరి : మండలంలోని రాయగిరి గ్రామ పరిధిలో గల యూనిటీ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం అసోసియేషన్ ఆఫ్ ఫార్మా స్యూటికల్ టీచర్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఫార్మసీ ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కమిటీ సభ్యులు డాక్టర్ వీరారెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఏపీటీఐ తెలంగాణ అధ్యక్షుడు డాక్టర్ చిన్నాల కృష్ణమోహన్, కళాశాల చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరం పరిశీలన

భువనగిరి : మండలంలోని తుక్కాపురంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం డిప్యూటి డీఎంహెచ్‌ఓ డాక్టర్ ప్రశాంత్ పరిశీలించారు. కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ కాంచన, పర్యవేక్షకులు నవీన్, సురేష్, కసూర్తి, సబిత ఉన్నారు.

మైక్ సెట్ బహూకరణ

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామ పరిధిలో గల జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలకు 1997–98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం మైక్ సెట్‌ను బహూకరించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న రాళ్ల బండి నరేష్‌ను పరామర్శించి రూ. 33 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చిన్నం పాండు, ఎంపీటీసీ బోక్క కొండల్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ భాస్కర్, ప్రధానోపాధ్యాయులు భాస్కర్, చిన్నం బాలేశ్వర్, ఎల్లేష్, జహంగీర్, నరేష్, నరసింహ, నిర్మల, మహిపాల్‌రెడ్డి, గౌరారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

ఆత్మకూరు(ఎం): ఆత్మరక్షణకు కరాటే దోహద పడుతుందని కరాటే మాస్టర్ కందుల రమేష్ అన్నారు. మండలంలోని కూరెల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాణి లక్ష్మీబాయి ఆత్మ రక్షణ శిక్షణ సెల్ఫ్ డిఫెన్స్ పోగ్రాంలో భాగంగా శుక్రవారం కరాటే శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీనువాస రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం

భువనగిరి : మండంలోని తాజ్‌పూర్ గ్రామంలోని త్రిలింగేశ్వరాలయం వద్ద ఉప సర్పంచ్ ర్యాకల సంతోష్‌శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జనగాం పాండు, సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ వెంకటేష్, పాండు, నాగేంద్రబాబు, ప్రవీణ్, మధు పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

తుర్కపల్లి: మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో రూ. 10 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్, సర్పంచ్ నాగారం మహేందర్ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నర్సింహా రెడ్డి, సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్ శర్మ , ఉపసర్పంచ్ తిరుపతి రెడ్డి, ఎంపీడీఓ ఉమాదేవి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రూ.26 వేల వేతనం ఇవ్వాలి

వలిగొండ : గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్ అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర శుక్రవారం మండలంలోని మొగిలిపాక, వెల్వర్తికి గ్రామాలకు మీదుగా సాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో గ్యార పాండు,చాగంటి వెంకటయ్య, మహేష్, వినోద్ కుమార్, సుధాకర్,సురేందర్, స్వామి, కుమార్, శంకర్, ఎల్కాయ్య, పుష్ప, హేమాలత, సత్తి రెడ్డి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

మోత్కూరు : సమరయోధులను స్ఫూర్తిగా తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ముశిపట్ల గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధురాలు నేర్లకంటి రామక్క ప్రథమ వర్ధంతి సభను శుక్రటవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె స్థూపం వద్ద పార్టీ జెండాను ఎగుర వేశారు. సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సురకంటి వీరారెడ్డి, పైళ్ల యాదిరెడ్డి, వైస్ ఎంపీపీ బుషిపాక లక్ష్మి, పైళ్ల రాంరెడ్డి, నర్సింహ, బోడ సోమనర్సయ్య, యాదగిరి, తిరుపతిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆ వార్డు కౌన్సిలర్ నల్లమాస సుమావెంకటేశ్వర్లు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్, బాలమల్లు, నరేష్, బాలనర్సింహ, శ్రీరాములు, శ్రీధర్, విక్రమ్ పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషి

వలిగొండ : మండల కేంద్రంలోని ముక్కంటి శివలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకుని మాట్లాడారు. కార్యక్రమంలో గూడూరు నరోత్తంరెడ్డి, శివ, గూండ చంద్రశేఖర్, సందీప్ కుమార్ పాల్గొన్నారు.

ఘనంగా సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు


భువనగిరి : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు


చౌటుప్పల్ : కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


భూదాన్‌పోచంపల్లి : రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


మోత్కూరులో..


యాదగిరిగుట్ట రూరల్ : వంగపల్లిలో..

భువనగిరి : సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ కోల్పుల అమరేందర్, జెడ్పీ వైస్ చైర్మన్ బిక్కు నాయక్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, అంజయ్య, లక్ష్మీనారాయణ, వెంకట్, వెంకటస్వామి, ఏవీ కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, జనగాం పాండు, శ్రీనివాస్, కౌన్సిలర్లు వేణుగోపాల్ రెడ్డి, వెంకటనాయక్, బాలయ్య పాల్గొన్నారు.

గౌస్‌నగర్ గ్రామంలో..

మండలంలోని గౌస్‌నగర్ గ్రామంలో ఉపాధి హామీ ఉద్యోగుల జేఏసీ, డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధి హామీ జేఏసీ కన్వీనర్ సంపత్ కుమార్, హెచ్‌ఆర్ మేనేజర్ నారాయణ, కరుణాకర్, రమేష్, నాగరాజు, కృష్ణ, వెంకటేష్, కరుణ పాల్గొన్నారు. కూనూరు బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పాశం మహేష్ ఆధ్వర్యంలో పాఠశాలల్లో కేక్ కట్ చేశారు. నమాత్‌పల్లి గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు కేట్ కట్ చేసి అనంతరం పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మల్లేష్ యాదవ్, భాస్కర్, కుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం వద్ద సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ లింగస్వామి, పీఏసీఎస్ చైర్మన్ కె. భూపాల్‌రెడ్డి, కోట మల్లారెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, బత్తుల మాధవి శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపీపీ సార సరస్వతీబాలయ్య, సుధాకర్‌రెడ్డి, బాలనర్సింహ, లక్ష్మణ్, వెంకటేశం, మల్లేశ్‌గౌడ్, చంద్రం, శ్రీకాంత్, పాండు, కిరణ్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుభాష్ సెంటర్‌లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి, పూజర్ల శంభయ్య, సర్పంచ్‌లు గోదాసు శిరీషా పృథ్వీరాజ్, చిల్లర కైలాసం, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, మదూరి జ్యోతీరామచందర్‌రావ్, క్రిష్ణ, వెంకటేశం, అక్రం, సాల్వేరు లింగం, కూనూరు క్రిష్ణ, కొమ్ము శేఖర్, ప్రసాద్, కోట సుధాకర్, ఇంద్రారెడ్డి, మందడి గోపాల్‌రెడ్డి, సుర్వి సతీష్, పరమేష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో సుభాష్ సెంటర్‌లో కేక్ కట్‌చేశారు. ఆస్పత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మందడి ఉదయ్‌రెడ్డి, పోచబోయిన మల్లేశం, ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ కమ్మంపాటి శ్రీనివాస్, సర్పంచ్‌లు గుత్తా నర్సింహా రెడ్డి, అప్పం లక్ష్మీనర్సు, మెట్టు మహేందర్, ఉప్పు ప్రకాష్, రేఖ యాదయ్య, ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, సతీష్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, సుధీర్‌బాబు, ఎండీ ఆమేర్, పున్న జగన్మోహన్, అంతటి రమేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భూమండ్ల సుధీర్, బీస కృష్ణంరాజుగౌడ్, పన్నాల నవీన్‌రెడ్డి, భూమండ్ల శ్రీనివాస్, బురాన్, బచ్చ శ్రీశైలం, ఆడెపు విజయ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, సర్పంచ్ బాలెంల త్రివేణి దర్గయ్య పూలపల్లి జనార్ధన్‌రెడ్డి, దేవగిరి, పరమేష్, అరవింద్, సైదులు, విద్యాసాగర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రైతు సమితి మండల కోఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మేడి రామనర్సయ్య, దశరథ గౌడ్, ధనలక్ష్మి, ఎంపీటీసీ యాస కవిత, భాను, వెంకన్న, అరుణ, రాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి దంపతులు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, జిల్లా ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేపాక స్వామి, మిట్ట వెంకటయ్య, ఎంపీటీసీ మౌనిక, క్రిష్ణస్వామి, ఎండీ అజ్జు, రాజీవ్, రాజు, అనిల్, భాస్కర్, నవీన్, మహేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పైళ్ల రాజవార్ధన్ రెడ్డి, మొగుళ్ల శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, రమేష్, మొటే నర్సింహ, చెరుకు శివయ్య, ఎమ్మె లింగ స్వామి, పాండు, రవి, సత్యనారాయన, ప్రభాకర్, రమేష్, శంకర్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కొండమడుగులోని బీఆర్‌ఎస్ నాయకులు మైసమ్మ ఆలయం వద్ద అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ ప్రణీతాపింగళ్‌రెడ్డి, రైతు సమితి మండల కోఆర్డినేటర్ జైపాల్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ గణేష్‌రెడ్డి, సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, శ్రీనివాస్, మహేష్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండాల: మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎండీ ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ సుశీల, సర్పంచ్ సైదులు, నాయకులు పాండరి, శ్రీనివాస్, రశీద్‌రెడ్డి, బాల్‌రెడ్డి, భిక్షం, రవి, రంగారెడ్డి, ప్రకాష్, షర్ఫోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ గుత్త ఉమాదేవి, జెడ్పీటీసీ వీరమళ్ల భాను, గుత్త ప్రేంచందర్‌రెడ్డి,వెంకటేశం, లక్ష్మయ్య, యాదయ్య, శివశంకర్ పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు బాలలక్ష్మి, ఎంపీపీ బాలమణి, మదర్‌డెయిరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, భాస్కర్ గౌడ్, భిక్షపతిగౌడ్, తిరుమలేష్, ఆడెపు శ్రీశైలం, గుర్రం నర్సింహులు, సంతోష్ గౌడ్, కొండం రాజు, ప్రవీణ్ గౌడ్, వీరేషం, సిద్దులు, రాజు, మధుసూదన్‌రెడ్డి, శ్రవణ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, మున్సిపల్ కార్యాలయాలల్లో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో సాధారణ కాన్పయిన ఎం.మహేశ్వరితో మొక్కను నాటించారు. మున్సిపల్ కార్యాలయంలో, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఆవరణలో చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి, కమిషనర్ సి.శ్రీకాంత్ మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ వెంకటయ్య, కౌన్సిలర్లు కళ్యాణ్‌చక్రవర్తి, వెంకన్న, విజయ, సుజాత, రజిత, కుమారస్వామి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరులో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్, గ్రామశాఖ అధ్యక్షుడు జంగ స్వామి, భానుచందర్, శ్రవణ్, నాగరాజు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి ,ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహా రెడ్డి, వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, సెక్రటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్ ,సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, శ్రీనివాస్, వెంకటేశం పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీఆర్‌ఎస్ అధినేత సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయక్ మచ్చ శ్రీనివాస్ గౌడ్, మర్రి కృష్ణారెడ్డి, పోలగొని వెంకటేష్ గౌడ్,గూడే బాల్ నర్సింహ, కుషంగల సత్యనారయణ, గౌడుగు చంద్రమౌళి, మధుసూదన్ రెడ్డి, కుక్కదువు ఉపేందర్ పాల్గొన్నారు.

దేశానికే తలమానికం తెలంగాణ రాష్ట్రం

చౌటుప్పల్ : సీఎం కేసీఆర్ నాయకత్వంతో తెలంగాణ రాష్ట్రం దేశానికే తలమానికంగా నిలిచిందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమాదేవి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు(ఎం): కేక్ కట్ చేస్తున్న నాయకులు


రాజాపేటలో..


రామన్నపేట: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే


తుర్కపల్లి : కేక్ కట్ చేస్తున్న నాయకులు

వైభవంగా కల్యాణ మహోత్సవం

భువనగిరి : పట్టణంలో గంజ్ ఏరియాలో శుక్రవారం రాత్రి గోవిందా క్షేత్రంలోని పంచమూర్తుల కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాల భాస్కర్ రావు, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కో–ఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, వైస్ చైర్మన్ కిష్టయ్య, కౌనిల్సర్ చెన్న స్వాతిమహేష్, కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మరుమాముల సదాశివుడు, బద్రినాథ్ దంపతులు కల్యాణం నిర్వహించగా రోహిన్‌సింగ్, బొలగాని సత్యనారాయణ గౌడ్ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఉప్పలించి బలరాం, అనంతుల చిన్న వెంకన్న దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత, రామకృష్ణ , శ్రీశైలం, కాంబోజు సురేష్, నర్సిరెడ్డి, మహేందర్ పాల్గొన్నారు.

మహా శివరాత్రి ఉత్సవాలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో ఉప్పల కృష్ణకుసుమ, అశోక్‌కుమార్‌పద్మ దంపతులు, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం, కౌన్సిలర్లు శైలజ, విజయ, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామం శ్రీ శివశంకర పార్వతీ ఆలయ బ్రహ్మోత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీ జక్కీ కృష్ణ అవధాని ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంచ వీరారెడ్డి దంపతులు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ , బాలనర్సయ్య, ఎల్లయ్య, శ్రీకాంత్, లక్ష్మీపతి పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

ఆత్మకూరు(ఎం): మండలంలోని తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం సీపీఎం నాయకులు విరాళాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ ప్రజా పోరాటాల కోసమే విరాళాలు సేకరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, నర్సిరెడ్డి, బుగ్గయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ

చౌటుప్పల్ : మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామానికి చెందిన గొర్రె ప్రియాంకకు మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అందజేశారు కార్యక్రమంలో ఉపసర్పంచ్ బోరెం ప్రకాష్‌రెడ్డి, సుర్కంటి శ్రీధర్‌రెడ్డి, యాట యోగానందం పాల్గొన్నారు.

గీత కార్మికుడికి..

ఇటీవల తాటి చెట్టుపై నుంచి జారిపడి గాయాలపాలైన మున్సిపాలిటీ పరిధి లోని తండపల్లి గ్రామానికి చెందిన గీత కార్మి కుడు నక్కలగోని పెంటయ్యకు కల్లుగీత కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ. 15వేల చెక్కును శుక్రవారం బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి యాదయ్య అందజేశారు. కార్యక్రమంలో రాగీరు కిష్టయ్య, లక్ష్మయ్య, అశోక్ ఉన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్తలకు పార్టీ తరపున మంజూరైన ప్రమాద బీమా చెక్కులను శుక్రవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిలు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, ఉపసర్పంచ్ స్వామి పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట


బొమ్మలరామారం : సమావేశంలో మాట్లాడుతున్న హరి శంకర్ గౌడ్

చౌటుప్పల్ : ప్రజా సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలో కార్నర్‌మీటింగ్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, నకిరేకంటి మొగులయ్య, భిక్షమాచారి, బుచ్చయ్య, అయిలయ్య, రంగ య్య, పద్మ, లింగస్వామి, అంజిరెడ్డి, ప్రవీణ్, దుర్గయ్య, మల్లేషం, గణేష్, పాల్గొన్నారు.

ఆలేరు గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయాలి

బొమ్మలరామారం : వచ్చే ఎన్నికల్లో ఆలేరు గడ్డపై బీజేపీ జెండా ఎగరవేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు సుధగాని హరిశంకర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ప్యారారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా గోస–బీజేపీ భరోసా కార్నర్ సమావేశానికి హాజరయ్యారు. మండల పార్టీకి రూ. 25 వేల విలువైన మైక్ సెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రంగారామాగౌడ్, సుభాష్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, తిరుమల కృష్ణా గౌడ్, ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, రవిశంకర్,గుండ్ల గోపాల్ గౌడ్,తిరుమల కృష్ణ, మహేష్ గౌడ్, బుడిద రాజుగౌడ్, పాండు, శేఖర్ చీరాల విక్రాంత్ రెడ్డి రవీందర్, మహేష్, రవి పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తుర్కపల్లి: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు ఏసీ రెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మండలంలోని దత్తాయపల్లి గ్రామంలో శుక్రవారం శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ జానబోయిన వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజా గోస–బీజేపీ భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కొక్కొం డ లక్ష్మీనారాయణ, రాజు గౌడ్, బాలకృష్ణ, ప్రవీణ్, ప్రవీణ్, శేఖర్, మహేష్, కొండల్, అచ్చయ్య, గణేష్, మధు, కృష్ణ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనువాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పల్లెర్లలో ప్రజా గోస–బీజేపీ భరో సా కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు, వెంకటేశం, న ర్సింహరెడ్డి, శోభన్ బాబు, బద్రి, మల్లారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

యాదగిరిగుట్ట: ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని గుండ్లపల్లి చౌరస్తాలో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ తాళ్ల భాస్కర్‌రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో బూత్ అధ్యక్షురాలు ఉమారాణి, నరేందర్, రంగ సత్యనారాయణ, జవహర్‌లాల్, జానకీరాం, సూర్యనారాయణ, బాలకృష్ణ, బాలరాజు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని రాఘవాపురంలో గ్రామ పంచాయతీ కార్మికుడు కూరెల్ల నర్సింహ (45) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. ఆయనరే కుమారులు లేక పోవడంతో పెద్ద కూతురు హరిణి తలకొరివి పెట్టింది. మృతుడి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బాషబోయిన ఉప్పలయ్య యాదవ్ పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ కు చెందిన వార్డు సభ్యుడు కందుకూరి మల్లేశ్ ఇటీవల మృతి చెందాడు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం శుక్రవారం మృతుడి కు టుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

కిష్టయ్యకు నివాళి

అడ్డగూడూరు : మండలంలోని బొడ్డుగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎలుక కిష్టయ్య ఇటీవల మృతి చెందాడు. ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ దర్శనాల అజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య, ప్రభాకర్‌రెడ్డి, వెంకటశ్వర్లు, నర్సిరెడ్డి, పరమేష్ పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని వినతి

అడ్డగూడూరు : గ్రామ పంచాయితీ సిబ్బందికి వేతనాలు చెల్లించాలని కోరగుతూ పంచాయతీ కార్మికుల యూనియన్ మండల అధ్యక్షుడు బాలెంల మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఎంపీడీఓ చంద్రమౌళికి వినతి పత్రం అందజేశారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం


భూదాన్‌పోచంపల్లి : స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు


మోత్కూరు : ఉపాధ్యాయులతో విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని రామన్నపేట బాలికల ప్రాథమిక పాఠశాల, కక్కిరేణి, సిరిపురం ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం స్వపరిపాలనా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కక్కిరేణి పాఠశాల విద్యార్థులకు ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం బహుమతులను ప్రదానం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణరాజు, ఎం.ప్రద్యుమ్నాచారి, పెద్దిరెడ్డి శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజన్‌బాబు, నర్సింహ, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, భద్రయ్య, సైదులు, జి.అండమ్మ, పి.భార్గవి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని పుట్టపాకలోని ప్రాథమిక పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని వెల్మజాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు యాదగిరి, బాలరాజు, నర్సిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అంజయ్య, రాంప్రసాద్, దుర్గాప్రసాద్, వెంకటయ్య, గాదె వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, వెంకటాచారి, ప్రవీణ్‌కుమార్, సైదులు, మంజుల, లత, అచ్చిరెడ్డి, కవిత పాల్గొన్నారు.


రామన్నపేట : కక్కిరేణి ఉన్నత పాఠశాల విద్యార్థులతో ఎంపీపీ జ్యోతి, ఉపాధ్యాయులు


సంస్థాన్ నారాయణపురం: పుట్టపాకలో..


గుండాల: స్వపరిపాలన దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

జీ20 సమావేశాలకు ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం

భువనగిరి : జీ20 సమావేశాలకు భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమని జిల్లా యువజన క్రీడ అభివృద్ధి అధికారి ధనుంజయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని జాగృతి డిగ్రీ మరియు పీజీ కళాశాలలో భారత యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, నల్లగొండ నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో జీ 20, మిషన్ లైఫ్, ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్–2023 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పసుపుల, వైస్ ప్రిన్సిపల్ మణిపాల్‌రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర అధికారి ప్రవీణ్ సింగ్, స్టార్ యూత్ అధ్యక్షులు శ్రీకాంత్, అంబేద్కర్, సంపత్, నరేందర్, చందు, కొండా నాయక్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ధనుంజయ్య

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వలిగొండ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైన ఘటన మండలంలోని మాందాపురం సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం .. బీబీనగర్ మండలంలోని బ్రాహ్మణపెల్లి కి చెందిన సురకంటి రాంరెడ్డి తన భార్య కలమ్మతో కలిసి స్కూటీపై వలిగొండ మండలంలోని దాసిరెడ్డిగూడెం బంధువుల ఇంటికి వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో మాందాపురం సమీపంలో లారీ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రభాకర్ తెలిపారు.